


రాత్రి పదకొండు గంటలు దాటింది. ఊరు గాఢ నిదలోకి జారుకుంటోంది. పుస్తకం చేతో పట్టుకొని అటూ ఇటూ తిరుగుతూ చదువుతున్నాడు రవి. పరీక్ష లంటే అతనికి భయంలేదు. కానీ మంచి మార్కులు తెచ్చుకోవాలన్న పట్టుదలమాత్రం ఉంది.

రవికి ఆ సంవత్సరంతో డిగ్రీ పూర్తవు తుంది. జీవితంలో ఎన్నికష్టాలు ఎదురయినా, నీతీ, నిజాయితీల్ని విడవకూడదనేది అతని లక్ష్యం! అతని స్నేహితులు మాత్రం అతని ఆదర్శాలను విని నవ్వుతూ ఉంటారు. పరిస్థితులతో రాజీపడాల్సి వచ్చినప్పుడు నీతి, నిజాయితీల్ని ప్రక్కకు తొయ్యాలన్నది వారి వాదం! 'అటువంటి పరిస్థితుల్లో కూడా నిగ్రహంగా బ్రతకగల్గిన వాడే అసలైన, పరిపూర్ణమైన మనిషి' అంటాడు రవి.

పరీక్షలు అయిపోయి ఫలితాలు తెల్సాయి. రవి మొదటి తరగతిలో ఉత్తీర్ణుడయ్యాడు. అతని తండ్రి జిల్లా పరిషత్ ఆఫీస్ లో ఇంకొక సంవత్సరంలో రిటైరవ్వబోయే ఓ గుమాస్తా. రవికి చదువుకొంటున్న ఇద్దరు తమ్ముళ్ళూ, ఇద్దరు చెల్లెళ్ళూ ఉండటంతో పై చదువుల గురించి ఆలోచించే స్తోమత కూడా లేదు.

బందరులోనే ఉంటూ... ఉద్యోగ ప్రయత్నాలు సాగించాడు. పేపర్లో కనిపించిన ప్రతి ఉద్యోగానికీ దరఖాస్తు పెట్టసాగాడు.

ప్రతిరోజూ ఇంటి దగ్గర అన్నం తిన డాన్కి కూడా సిగ్గువేస్తోంది రవికి! డిగ్రీ పూర్తిచేసి, సంవత్సరం దాటుతున్నా ఉద్యోగం సంపాదించలేని తన అప్రయోజకత్వానికి తనను తానే నిందించుకొనసాగాడు.

డిగ్రీ పూర్తయిన క్రొత్తల్లో ఉద్యోగాల దరఖాస్తులకు ఖర్చుపెట్టాల్సిన డబ్బును తండ్రి ఎంతో ఆప్యాయంగా ఇచ్చినా, నెలలు గడుస్తున్నకొద్దీ ఆయనలో వస్తున్నమార్పును రవి గమనించకపోలేదు.


బ్యాంక్‌లో ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తు పెట్టాలంటే నలభై రూపాయలు! క్లర్కు కయితే పదిహేను రూపాయలూ! అలా ఉద్యోగాల వ్యాపారాన్ని, నిరుద్యోగులు పోషిస్తున్నందుకు రవికి ఎంతగానో మండిపోయేది!

అతనికి ఒక్కోసారి అనిపించేది! నిరుద్యోగులంతా కలిసి సమిష్టిగా కొద్ది పెట్టుబడితో వ్యాపారాన్ని పెట్టవచ్చు కదా! అక్కడకీ ఓ సాయింత్రం పార్కులోకూర్చుని కబుర్లు చెప్పకొంటున్న తన తోటి నిరుద్యోగులతో తన అభిప్రాయాన్ని చెప్పాడు, "బందర్లో ఉన్న నిరుద్యోగులతా కలిపి కనీసం ఓ కిరాణాకొట్టు లాంటిది పెట్టి,

తాజావార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు
ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.

తృప్తి తృప్తికి తగ్గ ఆనందం
అంబీస్ ఊరగాయలతో

రుచి చూడండి
ఇడ్లీ దోసెలతో
పూరీ చపాతీలతో



బ్రెడ్‌సాండ్ విచ్‌తో
మీ ఇష్టమైనదాంతో

16కు పైబడ్డ ఎన్నెన్నో రుచికరమైన రకాలు



అంబీస్ రుచికరమైన
ఊరగాయలు
అమ్మ అనుభవంతో

Ambi's
3869
FPO

తయారుచేయువారు:
అంబీస్ పికిల్స్ & కాండిమెంట్స్ ఆఫ్ ఇండియా
ఎగుమతిదారులు:
వెస్టర్న్ ఎక్స్‌పోర్ట్సు (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
19, నీలకంఠ మెహతా స్ట్రీటు
టి. నగరు, మద్రాసు-17, ఫోను: 447355
APRC

## "గుడ్డిపూలలోగడ్డిపువ్వు"

నిజాయితీగా సరుకుల్ని అమ్మి, తమ అప్పి కేషన్లకయ్యే ఖర్చును సంపాదించుకోవచ్చు కదా?" అని! అయితే అతనికి ఎదురయ్యింది అవహేళనే తప్ప ప్రోత్సాహం కాదు!

అలా నిరుద్యోగిగా రవి ఆలోచనలు రక రకాలుగా సాగుతూ ఉండేవి. ఏ చిన్న ఉద్యోగం చేద్దామన్నా దొరికేది కాదు. పోనీ పేపర్ బాయ్ గానో, పాలసీసాలు పంచడమో చేద్దామన్నా అతనికి వీలుపడలేదు. అతడిని వాటి జోలికి గూడా ఎవ్వరూ రానివ్వలేదు.

డిగ్రీ పూర్తయి రెండేళ్ళు దాటింది. ఒకరోజు కండక్టరు ఉద్యోగానికి ఇంటర్వ్యూ వచ్చింది.

"డిగ్రీ మొదటి తరగతిలో పాసయి, కండక్టర్ ఉద్యోగంలో చేరడానికి నామోషీ వెయ్యడంలేదా?" అని ఇంటర్వ్యూ కమిటీ లోని ఓ మెంబరు అడిగినపుడు రవికి మండి పోయింది.

"చదువు పూర్తయి రెండేళ్ళయింది అప్పటినుండీ ఉద్యోగాల వేటకోసం దాదాపు మూడువేల రూపాయలు ఇచ్చి, రోజూ కాస్త అన్నం పెడుతున్న మా అమ్మా, నాన్నలకు నిరుద్యోగిగా రోజూ మొఖం చూపించడం కంటే ఇది నామోషీనా?" అని ఎదురు ప్రశ్న వేసాడు. ఆ తర్వాత కాసేపు మామూలు ప్రశ్నలు అడిగి అతడిని బయటకు పంపారు.

ఎప్పుడూ మర్చిపోయినట్లే, ఆ ఇంటర్వ్యూ సంగతి మర్చిపోయాడు. కొద్దిరోజుల తర్వాత, కండక్టర్‌గా సెలక్ట్ అయ్యానని తెలిసినపుడు అతని ఆనందానికి అవధులు లేవు.

రవి తల్లిదండ్రులు మాత్రం తమ కొడుకు బస్ కండక్టర్ అవుతున్నాడని ఎంతో బాధ పడ్డారు. అయినా ఏదో ఒకరకంగా కొడుకు తన చేతికి అందివస్తున్నాడన్న తృప్తితో నిట్టూర్పు విడిచాడు అతని తండ్రి. అప్పటికే రవి తండ్రి రిటైర్ అయి ఆరునెలలు కావస్తోంది. తన సంపాదన తగ్గడంతో ఆయన కూడా రవి సంపాదన కోసం ఎదురు చూస్తున్నాడు.

హైదరాబాదులో ఓ సిటీబస్ డిపోలో అతనికి పోస్టింగ్ ఇచ్చారు. ఆలస్యం చెయ్యకుండా బయలుదేరాడు రవి హైదరాబాద్‌లో

బస ఎద్దకు అతని స్నేహితుడు వచ్చి రవిని రిసీవ్ చేసుకొన్నాడు. బస్‌డిపో నుండి శంకర మఠానికి పది రూపాయలు ఇమ్మంటూ బేరం ఆడసాగారు ఆటో డ్రైవర్లు! రవి స్నేహితుడు మీటర్ ఛార్జికంటె పైసాకూడా ఎక్కువ ఇవ్వనంటూనే కాసేపటికి రెండు రూపాయలు ఎక్కువ ఇస్తానన్నాడు. రవికి కోపం వచ్చింది! మీటర్ ఛార్జికంటే పైసా కూడా ఎక్కువ ఇవ్వవద్దని స్నేహితుడితో చెప్పాడు. కానీ రెండు రూపాయలు ఎక్కువ తోనే ఆటో మాట్లాడాడు అతడి స్నేహితుడు. తన ఆదర్శానికి తిలోదకాలిచ్చు కొంటూనే ఆటో ఎక్కాడు రవి.

కండక్టర్ జీవితం ప్రారంభం అయ్యింది రవికి. ట్రైనింగ్ తర్వాత మొదటి రోజున డ్యూటీలోకి రాగానే అతనికి కొద్దిగా భయం వేసింది. "ఆరోజు వరకూ తానొక ప్రయాణీకుడు! కానీ ఇప్పుడు తానో కండక్టరు!" ఆమాట తలచుకొంటూనే రవికి ఏమిటోగా ఉంది.

కండక్టర్ ఉద్యోగం అంత తేలిగ్గా అనిపించలేదు రవికి. అప్పటికి ఉద్యోగంలో చేరి నెలరోజులయ్యింది. ఆ నెలరోజుల్లోనూ ... కనీసం ఓ పదిహేనువేల మందికి టిక్కెట్లు కొట్టి వుంటాడు. అయితే ఎన్నో సందర్భాల్లో— అతని బస్సులో గొడవలు చెలరేగాయి.

ఖచ్చితంగా అందరికీ టిక్కెట్లు కొట్టడమే ఆ గొడవకు ముఖ్యకారణం! చాలామంది బస్ ఛార్జీలో సగం ఇచ్చేసి ఊరుకొనేవారు. వెంటనే రవికి కోపం వచ్చేది. అయినా తన కోపాన్ని అణచుకొంటూ... మిగిలిన డబ్బుని ఇవ్వమనేవాడు. దాంతో పోట్లాట మొదలయ్యేది. ఆ సమయంలో రవి నిజాయితీని, మిగిలిన ప్రయాణీకులు మనసులో హర్షించినా ఒక్కరూ ముందుకు వచ్చి అతనికి సాయం అందజేసేవారు కాదు. టికెట్ తీసుకోనివారిని క్రిందకి దింపివేయడంలో సహాయపడమని తోటి ప్రయాణీకుల్ని అర్థించేవాడు రవి. కాని వారు అదేమీ పట్టించుకోకుండా తమకు ఆలస్యం అవుతుందంటూ బస్‌ని పోనివ్వమనేవారు. ఒకసారి అలా గొడవ జరుగుతున్న సమయంలో ఇద్దరు చెకింగ్ ఇనస్పెక్టర్లు బస్‌లోకి ఎక్కారు. వెంటనే అప్పటివరకూ టికెట్ కొనేది లేదని రవితో పోట్లాటకు దిగిన వ్యక్తులు ఇద్దరూ వారి వద్దకు వెళ్ళి, తమకు కండెక్టర్ టికెట్ కొట్టడంలేదనీ డబ్బుమాత్రం తీసుకొన్నాడని ఫిర్యాదు చేసారు. వారి మాటలు విన్న రవి స్థాణువై పోయాడు. అతనెన్ని చెప్పినా ప్రయోజనం లేకపోయింది. ఫలితం అతని మీద బాడ్ రిపోర్టు!

రోజులు గడుస్తున్నకొద్దీ రవికి ప్రయాణీకుల మనస్తత్వాలు అర్థం అవుతున్నా ఉపయోగం మాత్రం ఉండటం లేదు! అతను ఎంతో కరక్టుగా ఉంటాడని మిగిలిన కండక్టర్లకు తెలిసింది. వారు అతడిని మెచ్చుకొన్నా అంత నిర్మోహమాటంగా బ్రతకలేవనిసలహా ఇచ్చారు. ఆ మాటల్ని లక్ష్యపెట్టలేదు రవి.

ఇంకా కొంతకాలం గడిచింది. సమాజంలో నీతి నిజాయితీలకు ఉన్న స్థానం ఏమిటో రవికి పూర్తిగా అర్థంకాసాగింది.


ఒకరోజు బస్ మామూలుగానే రష్‌గా వుంది. ఓ మధ్యవయస్కురాలు తన టికెట్ తీసుకోవడానికి వెనక మగవాళ్లు ఉన్నారంది. కాని రవికి ఎందుకో అనుమానం వేసింది. "ఆ మగవాళ్లు ఎవరో చూపమ" ని మర్యాదగా అడిగాడు.

"ఇంతరష్‌లో ఎలా చూపమంటావ్? టికెట్ తీసికొనే ఉంటాడులే" అంటూ గద్దించింది. ఏమీ మాట్లాడలేకపోయాడు. గట్టిగా అరచి 'ఆమె టికెట్ ఎవరుకొన్నార'ని అడిగినా అంతరష్‌లో ప్రయోజనం ఉండదు. అయిదారు స్టాపుల తర్వాత ఆమె బస్ దిగడానికి ఉపక్రమించింది. రవి వెంటనే బస్ దిగేముందు డోర్‌వద్దకు వెళ్ళి... టికెట్ తీసికొన్న వ్యక్తిని చూపమని ఆమెను అడిగాడు. ఆమె ఒక్క క్షణం తెల్లబోయినా... వెంటనే తేరుకొని... రవిని డబాయించడం మొదలుపెట్టింది. అయినా రవి బెదరలేదు! 'టికెట్ కొనమని అడగడం నా బాధ్యత' అంటూ ఆమెను నిలదీసాడు.


బస్‌లో ఉన్న ప్రయాణీకు లందరికీ... ఆమె టికెట్ కొనలేదని తెలుసు! కానీ ఒక్కరూ ముందుకువచ్చి... ఆమెచేత టికెట్ కొనిపించడానికి ప్రయత్నించలేదు. పైగా బస్ లేట్ అవుతోందని రవిని తొందర పెట్టసాగారు. ఒక స్త్రీని పట్టుకొని గొడవ చేస్తున్నావని కూడా కొందరు అనసాగారు. చేసేది లేక రవి ఆమెను వదిలి వేయాల్సి వచ్చింది.

రవి అలా ఖచ్చితంగా ఉండటంతో ఫలితాలు తీవ్రంగా తయారయ్యాయి. బస్ కెపాసిటీ కంటే... రెట్టింపు జనం కొన్ని ట్రిప్‌లలో ఎక్కుతూ ఉండేవారు. దాంతో టికెట్‌లు కొట్టడం ఇంకాస్త ఆలస్యం అయ్యేది! ప్రయాణీకుల సంఖ్య పెరగడంతో గొడవలూ పెరిగేవి! ఫలితం... అతని బస్ ఎప్పుడూ సమయానికి నడిచేది కాదు! అటువంటి సమయాల్లోనే... ఎన్నో సార్లు... చెకింగ్‌లూ... అతనిమీద బాడ్ రిపోర్టులూ!

ఇంకొకరోజు... చివరి ట్రిప్‌లో ఉన్నాడు రవి. రాత్రి పదిగంటలు దాటుతోంది! నలుగురు విద్యార్థులు బస్ ఎక్కారు. వారంతా తమ తండ్రుల కష్టార్జితాన్ని...పిత్రార్జితాన్ని బ్రాందీ, విస్కీలుగా మార్చి...నరనరాల్లోనూ ఎక్కించి... కైపుతో, ఎర్రబడ్డ కళ్ళతో... పోట్లాడటానికి ఎవరు దొరుకుతారా? అన్నట్లు కూర్చున్నారు బస్‌లో.



దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!



దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొంద లేనివారు,హెర్నియా. దీర్ఘవ్యాధులకు బొట్టు ద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసములకు ఆపరేషనులేకుండా రండి.

డా॥ ...

బ్రాంచి: మార్వాడిగుడివద్ద, తెనాలి. ఫోన్: 551.



అపురూపమైన అంబడిపూడి పుస్తకాలు

మీ జీవితాన్ని ఆనందమయం చేసుకోండి.

శక్తి సాధించండి.

| | |
|---|---|
| సినిమాలో నటించడమెలా ? | రూ. 5-00 |
| [డ్రామా,రేడియో,టెలివిజన్‌నటించడమెలా?] | |
| హిప్నాటిజం(అద్భుతశక్తుల సాధన) | 4-00 |
| సంకల్ప బలం (మానసికశక్తుల సాధన) | 5-00 |
| మీరూ-మీ శక్తి | 10-00 |
| ఆడది కోరేదేమిటి ? | 4-00 |
| స్త్రీల నాకర్షించడమెలా ? | 3-00 |
| గర్భమూ-గర్భనిరోధం(40చిత్రాలతో) | 5-00 |
| ఉద్రిక్త స్థానాలు-తృప్తికిమార్గాలు | 5-00 |

రూ. 46/- పంపితే రిజిష్టర్డు పోస్టులో పంపుతాము. V.P. పద్ధతి లేదు.

జలజ ప్రచురణలు, విజయవాడ-2


Eswar


స్వీయ రక్షణ

(లైసెన్సు అవసరంలేదు)

పెద్దసైజు 50 షాట్సు ఎగుమతి నాణ్యతగల ఆటోమాటిక్ పిస్టల్ దృఢమైనలోహంతో తయారు చేయబడినది. దీనిలో వెలువడు మెరుపుమిట్లుగొల్పే మంట్లు, పిడుగుపాటు చప్పుడు, దొంగలు, క్రూర మృగముల బారి నుంచి మిమ్మురక్షించును. ఒకటి వెంట ఒకటి వరుసగా 50 షాట్లు ప్రేల్చవచ్చును.




నల్లరంగు గన్ వెల 66-50. లెదర్ కేసు, 100 బుల్లెట్సు ఉచితం.

అదనపు 100 బుల్లెట్సు ఖరీదు రు. 5/-. పోస్టేజి 8-50 అదనం.

GUN METAL (India) [A.P.]
Mahavirganj, ALIGARH.


# "గుడ్డిపూలలో గడ్డిపువ్వు"

రవి వారిని 'టికెట్' అన్నాడు!

'పాస్' అన్నారు— అందరూ!

పాస్ చూపించమన్నాడు రవి.

"తమనే పాస్ చూపించమని అడగడమా! ఎన్ని గుండెలు ?" అంటూ ఎదురుతిరిగారు.

బస్‌ని ఆపాడు రవి. టికెట్ తీసికోందే బస్ కదలనివ్వనన్నాడు. "ఏంచేసినావురే! మేం టికెట్ కొనేది లేదు"ని మొండికేసారు ఆ విద్యార్థులు.

రవికి సంతం పెరిగింది. డ్రైవరు వద్దకు వెళ్ళి బస్‌ను రాబోయే పోలీస్‌స్టేషన్ ముందు ఆపమన్నాడు. అయితే డ్రైవరు అందుకు ఒప్పుకోకపోగా...ఆ విద్యార్థుల వైపు మొగ్గు చూపాడు. బస్‌లో ఉన్న మిగిలిన వారుకూడా "బస్ లేట్ అయిపోతోంది" అంటూ వారిని వదిలేయమన్నారు.

కండక్టర్ ప్రమేయం లేకుండానే బస్ బయలుదేరింది. స్థాణువులా నిల్చుండి పోయాడు రవి. అతడిని చూసి విద్యార్థు లంతా నవ్వసాగారు! ఇంకోసారి మర్యాదగా వాళ్ళని 'టికెట్' అడిగాడు.

వెంటనే వాళ్ళంతా రవి మీదకు ఉరికి అతడిని తలోక దెబ్బావేసి బస్ దిగారు. బస్‌లో ఉన్న ప్రయాణీకుల్లో ఒక్కరూ ఆ సంఘటనను వ్యతిరేకించలేదు. కనీసం అతని తోటి ఉద్యోగస్థుడయిన డ్రైవర్ కూడా అతనికి సహాయపడలేదు. అదే మన సమాజం ప్రత్యేకత!

ఆ మర్నాడు రవిమీద అనేక'ఆరోపణల'తో ఒక రిపోర్టును కొందరు ప్రయాణీకులు పై అధికార్లకు సమర్పించారు. వారిలో క్రితంరోజు రాత్రి రవితో పోట్లాటకు దిగిన వారు కూడా ఉన్నారు.

అప్పటికే రవిమీద ఎన్నో బాడ్ రిపోర్టులు ఉండటంతో ఆ పరిస్థితుల్లో అతడిని కొంత కాలంపాటు సస్పెండ్ చెయ్యక తప్పలేదు అతని పై అధికార్లకు.

సమాజాన్ని ఉద్ధరిద్దామనుకొన్న రవి ఘోరంగా ఓడిపోయాడు. నీతి నిజాయితీలకు ప్రాణం యిచ్చిన రవి తనతోటి పౌరుల కారణంగానే... అసమర్థుడుగా పేరుతెచ్చు కొన్నాడు. కనీసం కొందరు ప్రయాణీకు లయినా... అతనికి తోడుగా ఉండి ఉంటే రవి తన లక్ష్యాన్ని చేరేవాడేమో ?

## కలికాలం!

అన్యాయం గెలిచే కాలం
న్యాయం విలపించే కాలం...
అబ్బను ఫో...సొమ్మును కాలం
డబ్బుకు దాస్యమను కాలం
పార్టీలు మారే కాలం
ప్రభుత్వాలు కూలే కాలం
దుండగులు ప్రబలే కాలం
దంగతనాలు పడరే కాలం
నేరాలు పెరిగే కాలం
హత్యలెన్నో జరిగే కాలం
సగటు మనిషి కుమిలే కాలం
అగచాట్లతో బ్రతికే కాలం
నీతి తప్పు చేసే కాలం
జాతి మున్నా చేసే కాలం
మానభంగం జరిగే కాలం
కులతత్వం పెరిగే కాలం
ఇదే కలికాలం!
చాలా విచిత్రమైన కాలం.

— ఎస్. ఎ. ఆర్. సత్యనారాయణమూర్తి

సస్పెండ్ అయిన క్రొత్తల్లో... రవికి ఎంతో హాయిగా ఉండేది. కాని రోజులు గడుస్తున్నకొద్దీ... అతనికి తన కుటుంబపరిస్థితి గుర్తుకు రాసాగింది! రిటైర్ అయిన తండ్రికి చేదోడు... వాదోడుగా ఉందామనుకున్న రవికి అంతా అయోమయంగా ఉంది.

తన బాధ్యత ఏమిటో...తనకుతెలియని... ఈ సమాజంతో ... ప్రతిరోజూ రాజీపడ టానికి రవి అంతరంగం ఒప్పుకోలేదు! అందు వల్లే మళ్ళీ... అతడు సస్పెన్షన్ సమయం పూర్తయినా... కండక్టరుగా ఉద్యోగంలో చేరలేదు.

రెండేళ్ళు నిరుద్యోగంతో ఎన్నో బాధలు అనుభవించిన రవి... ఆరు నెలల పాటు ... ఉద్యోగిగా పరకాష్ఠ అనుభవించి... మళ్ళీ దేశంలో ఉన్న... కోట్లకొద్దీ నిరుద్యోగుల జాబితాలో కలిసిపోయాడు.

రవి అలా నిరుద్యోగి కావడాన్కి... అతని కుటుంబం కష్టాల్లో పడటాన్కి కారణం ఈ నేటి సమాజంలో ప్రబలిన జడత్వమే! అలా రోజురోజుకీ కుళ్ళిపోతున్న మన సమాజంలో రవి లాంటి అభాగ్యులు ఎందరో!